క్లుప్తంగా

నూతన కార్యవర్గం



నియామక పత్రం అందిస్తున్న ఎన్నికల అధికారి

చిగురుమామిడి: మండలంలోని గాగిరెడ్డిపల్లిలో నాబార్డు సహకారంతో ఏర్పాటు చేసిన ఫార్మర్స్ ప్రొడ్యూసర్స్ కంపెనీ లిమిటెడ్ (ఎఫ్‌పీసీ) నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. గురువారం సంఘం ఆవరణలో ఏర్పాటు చేసిన రైతుల సమావేశంలో అధ్యక్షుడిగా మంద శ్రీనివాస్, ఉపాధ్యక్షుడిగా కూన సురేశ్, కార్యదర్శిగా జెల్ల కుమార్, కోశాధికారి బొమ్మగాని రాజు బహదూర్, ఉప కోశాధికారిగా అన్నాడి స్వరూప, డైరెక్టర్లుగా నరాల రాజయ్య, అన్నాడి నర్సింహారెడ్డి, వెంకటయ్య, సులోచన, బరిగెల సంపత్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా మంద శ్రీనివాస్ మాట్లాడుతూ నాబార్డు సహకారంతో రైతులకు ఎరువులు, విత్తనాలు తక్కువ ధరలకు అందేలా చర్యలు తీసుకుంటామన్నారు.

నియామకం



అన్వేష్

ఇల్లందకుంట: మండలంలోని మల్లన్నపల్లికి చెందిన పసునూటి అన్వేష్‌ను ఎన్ఎస్‌యూఐ మండల అధ్యక్షుడిగా రాష్ట్ర అధ్యక్షుడు బల్మూరి వెంకట్ నియమించారు. అన్వేష్ మాట్లాడుతూ తన నియామకానికి సహకరించిన బల్మూరి వెంకట్, మండల అధ్యక్షుడు ఇంగ్లే రామారావు, ఎన్ఎస్‌యూఐ జిల్లా అధ్యక్షుడు అనిల్‌కుమార్, నియోజకవర్గ అధ్యక్షుడు హనుమాన్‌ప్రసాద్, టీపీసీసీ సభ్యుడు కర్రభగవాన్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు మొలుగూరి సదయ్య, పలుగ్రామాల అధ్యక్షులు, పార్టీ సీనియర్ నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు.

నేడు అవగాహన సదస్సు

చిగురుమామిడి: మండలంలోని బొమ్మనపల్లి గ్రామంలో శుక్రవారం రైతు వేదికలో ఆయిల్ ఫామ్, పండ్లతోటల పెంపకంపై రైతులకు అవగాహన సదస్సు నిర్వహిస్తున్నట్లు మండల వ్యవసాయ విస్తరణాధికారి అఖిల గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉపాధిహామీ పథకం పండ్లతోటల పెంపకాన్ని చేపట్టవచ్చన్నారు. ఆయిల్‌ఫామ్ సాగుచేసే రైతులు ఆధార్‌కార్డు, బ్యాంకు, పట్టాదార్ పాస్ పుస్తకాల జిరాక్స్ ప్రతులతో పాటు రెండు పాస్‌పోర్టు సైజు ఫొటోలతో సమావేశానికి హాజరు కావాలని ఆయన కోరారు.

మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ పదవికి రాజీనామా

గంగాధర: గంగాధర వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సామంతుల శ్రీనివాస్ తన పదవికి రాజీనామా చేస్తున్నట్లు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. మార్కెట్ వైస్ చైర్మన్ పదవిలో ఉన్నా మార్కెట్‌లో చేపడుతున్న పనులపై తనకు సమాచారం ఇవ్వడం లేదన్నారు. దీనిపై ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లినా పట్టించుకోవడం లేదన్నారు. ఈ మేరకు ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు బోయినపల్లి వినోద్‌కుమార్‌కు సైతం లేఖ రాశారు. పేర్కొన్నాడు. పార్టీ ఆవిర్భావం నుంచి పనిచేసినా తగిన గుర్తింపు లేకపోవడంతో వైస్ చైర్మన్ పదవికి రాజీనామా చేస్తున్నట్లు లేఖలో తెలిపారు.

ఉచిత వైద్య శిబిరం

హుజూరాబాద్ : పట్టణంలోని మున్సిపల్ కార్యాలయ ఆవరణలో శుక్రవారం ఉచిత వైద్య శిబిరం నిర్వహించనున్నట్లు మున్సిపల్ కమిషనర్ సమ్మయ్య గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. కమిషనర్ అండ్ డైరెక్టర్ ఆఫ్ మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ ఆదేశాల మేరకు ఉచిత వైద్యశిబిరం నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు.

ఆర్థికసాయం అందజేత

హుజూరాబాద్‌రూరల్ : మండలంలోని చెల్పూర్ గ్రామానికి చెందిన శనిగరపు లింగమూర్తి అనారోగ్యంతో మృతిచెందగా గురువారం బాధిత కుటుంబాన్ని ఎంపీపీ రాణి సురేందర్ రెడ్డి పరామర్శించారు. అనంతరం రూ.5 వేల ఆర్థికసాయం అందజేశారు.

ఘన నివాళి



నివాళి అర్పిస్తున్న నాయకులు

హుజూరాబాద్ : ప్రముఖ సాహిత్యవేత్త, కవి గుర్రం జాషువా జయంతిని గురువారం మాదిగ మేధావుల ఫోరం ఆధ్వర్యంలో నిర్వహించారు. జాషువా చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. మాదిగ మేధావుల ఫోరం గౌరవాధ్యక్షుడు వేల్పుల రత్నం, అధ్యక్షుడు సురేందర్, ప్రధాన కార్యదర్శి రొంటాల సుమన్, డాక్టర్ తడికమల్ల శేఖర్, ఎమ్మార్పీఎస్ జాతీయ నాయకులు రామచంద్రం, మట్టెడ ప్రకాశ్, బిఎస్పీ నాయకులు మొగిలయ్య, సమ్మయ్య సందేల వెంకన్న, మేకల రవీందర్, మేకల మల్లేశ్, రామ్ రాజేశ్వర్, శ్రీనివాస్, రాజు, సత్తిరెడ్డి, ప్రభాకర్, అచ్యుత్, శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

సమస్యలు తీరేదెన్నడో ?

- మధురానగర్‌లో మౌలిక వసతులు లేక ఇబ్బంది
- సరిపడా లేని పారిశుధ్య సిబ్బంది
- సమస్యలు పరిష్కరించాలని విజ్ఞప్తి



మధురానగర్ చౌరస్తా

గంగాధర: కరీంనగర్–జగిత్యాల ప్రధాన రహదారిలోని మధురానగర్ చౌరస్తాలో రోజురోజుకూ పెరుగుతున్న వ్యాపారాలు, జనావాసాల మాదిరిగానే సమస్యలు పెరుగుతున్నాయి. మురుగు కాలువలు, వీధిదీపాలు, సీసీరోడ్లు లేకపోవడంతోపాటు, డివైడర్లు నిర్మించి వదిలేశారు. మరోవైపు సరిపడా పంచాయతీ సిబ్బంది లేకపోవడంతో మధురానగర్ గ్రామ పంచాయతీ ప్రజలు, ప్రధాన కూడలిలోని వ్యాపారులు ఇబ్బంది పడుతున్నారు.

కొత్త పంచాయతీగా ఏర్పాటు

మండలంలో నాలుగేళ్ల క్రితం పది కొత్త గ్రామ పంచాయతీలను ఏర్పాటు చేశారు. ఆ సమయంలో మధురానగర్ గ్రామ పంచాయతీగా ఏర్పాటైంది. గతంలో గంగాధర చౌరస్తాగా ఉన్న మధురానగర్ ఓవైపు కురిక్యాల జీపీ పరిధిలో మరోవైపు గంగాధర గ్రామ పంచాయతీ పరిధిలో ఉండేది. రెండు గ్రామ పంచాయతీల పరిధిలోని గంగాధర చౌరస్తాతో పాటు గంగాధర జీపీ పరిధిలోని పత్తికుంటపల్లిని కలిపి పది వార్డులతో నూతన జీపీగా ఏర్పాటు చేశారు.

అన్నీ సమస్యలే..

మధురానగర్ చౌరస్తాలో సమస్యలు రాజ్యమేలుతున్నాయి. కరీంనగర్–జగిత్యాల ప్రధాన రహదారి రెండువైపులా మురుగుకాలువలు లేవు. వర్షపు, మురుగునీరు రోడ్డుమీద, రోడ్డు పక్కన ప్రవహిస్తోంది. జగిత్యాల వైపు నీరు నిలిచి దుర్వాసన వస్తోందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. వర్షాకాలంలో రోడ్డుపై ప్రవహించే వరదనీటితో మట్టి రోడ్డుకు గండ్లు పడుతున్నాయి. వ్యాపారులు బురద నీరు దాటేందుకు ఎవరికి వారు పైపులు వేసుకొని మట్టిపోసుకున్నారు. గుంతల్లో నీరు నిలిచి రాకపోకలకు ఇబ్బంది పడుతున్నారు. ఐదు, ఏడు, తొమ్మిదో వార్డుల్లో మురుగుకాలువలు లేవు. చౌరస్తా నుంచి గంగాధర వైపు డబుల్ రోడ్డు, డివైడర్ నిర్మించారు. సెంట్రల్ లైటింగ్ పనులు మాత్రం పెండింగ్‌లో ఉన్నాయి. బోయినపల్లి వైపు సైతం డబుల్‌రోడ్డు పనులు పూర్తిచేశారు. రోడ్డుపై విద్యుత్ స్తంభాలు, ట్రాన్స్‌ఫార్మర్ తొలిగించ లేదు. డివైడర్ మధ్యలో సెంట్రల్ లైటింగ్ పనులు పెండింగ్‌లో ఉన్నాయి.

సరిపోని నిధులు

రోజురోజుకూ జనాభాపరంగా, వ్యాపార కేంద్రంగా అభివృద్ధి చెందుతున్న మధురానగర్ గ్రామ పంచాయతీకి ప్రభుత్వ నిధులతో పాటు, వసూలవుతున్న పన్నులు సరిపోవడం లేదు. ప్రస్తుత జనాభాకు అనుగుణంగా 15 ఫైనాన్స్, ఎస్ఎఫ్‌సీ నిధులు రావడం లేదు. దాదాపు ఆరువేల వరకు జనాభా ఉండగా 2011 జనాభా లెక్కల ప్రకారం రెండువేల జనాభాకు అనుగుణంగా మాత్రమే నిధులు వస్తున్నాయి. ప్రభుత్వం నుంచి వచ్చే లక్షా డెబ్బై వేల వేతనాలు, విద్యుత్ బిల్లుల చెల్లింపులు, ట్రాక్టర్ మెయింటనెన్స్‌కే సరిపోవడం లేదు. ఏడాదిగా నిధులు కూడా రావడం లేదు.



మురుగుకాలువ లేని ప్రధాన రహదారి

లైటింగ్స్ ఏర్పాటు చేయాలి



మధురానగర్ చౌరస్తాలోని గంగాధర వైపు, బోయినపల్లి వైపు వెళ్లే రోడ్డులో డివైడర్లు నిర్మించి వదిలేశారు. డివైడర్ల మధ్యలో సెంట్రల్ లైటింగ్ పనులు వెంటనే ప్రారంభించాలి. కరీంనగర్–జగిత్యాల ప్రధాన రోడ్డులో రెండువైపులా మురుగుకాలువలు నిర్మించి మురుగునీరు, వరద నీటి సమస్యను పరిష్కరించాలి.

– పెంచాల మధు, వ్యాపారి

సులభ్ కాంప్లెక్స్ నిర్మించాలి



నిత్యం వేలాదిమంది వచ్చిపోయే మధురానగర్ చౌరస్తాలో సులభ్ కాంప్లెక్స్ నిర్మించాలి. దుకాణదారులతో పాటు, అవసరాల నిమిత్తం నిత్యం వేలాది మహిళలు చుట్టూ పక్కల గ్రామాల నుంచి వస్తుంటారు. మూత్రశాలలు, మరుగుదొడ్ల సౌకర్యం లేక ఇబ్బంది పడుతున్నారు. సమస్యను పరిష్కరించాలి.

– పర్శరాములు, గంగాధర

నిధులు మంజూరు చేయాలి



గ్రామ పంచాయతీకి 2011 జనాభా ప్రకారం నిధులు మంజూరు చేయడంతో ఎటూ సరిపోవడం లేదు. గతంలో రెండువేల జనాభా ఉంటే ప్రస్తుత జనాభా ఆరువేలకు పైగా చేరుకుంది. వ్యాపారపరంగా అభివృద్ధి చెందుతున్న మధురానగర్ గ్రామ పంచాయతీ అభివృద్ధికి సరిపడా నిధులు మంజూరు చేయాలి.

– వేముల లావణ్య, సర్పంచ్, మధురానగర్

గణనాథునికి ఘనంగా వీడ్కోలు



గన్నేరువరంలో నిమజ్జనానికి తరలుతున్న గణనాథుడు

గన్నేరువరం: గణనాథుడి నిమజ్జన వేడుకలు గురువారం కొనసాగాయి. మైలారం గ్రామంలో యాదవ సంఘం ఆధ్వర్యంలో, గన్నేరువరంలో గౌడ సంఘం, మున్నూరుకాపు సంఘం, పారువెల్ల లక్ష్మీగణపతి ఆలయంలో, మాదాపూర్ గ్రామంలో ఏర్పాటు వినాయకులను ఆయా గ్రామాల్లోని చెరువులు, కుంటల్లో నిమజ్జనం చేశారు. భక్తులు కోలాటాల మధ్య శోభాయాత్ర నిర్వహించారు.

మానకొండూర్: మానకొండూర్ చెరువు కట్ట వద్ద వినాయక నిమజ్జనం గురువారం మధ్యాహ్నం వరకు జరిగింది. కరీంనగర్ నుంచి భారీసంఖ్యలో గణనాథులు నిమజ్జనానికి తరిలాయి. భారీ క్రేన్ల సాయంతో గణనాథులను నిమజ్జనం చేశారు. 620 నుండి 800పైగా వినాయకులను నిమజ్జనం చేసినట్లు అధికారులు తెలిపారు. సీఐ రాజ్‌కుమార్, ఇంద్రసేనా రెడ్డి భారీ బందోబస్తు చేపట్టారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా జాగ్రత్తలు తీసుకున్నారు.



మైలారంలో నిమజ్జనానికి తరలుతున్న గణనాథుడు



మానకొండూర్‌లో గణనాథుల నిమజ్జనం

పుష్పగుచ్ఛం అందజేత




పుష్పగుచ్ఛం అందజేస్తున్న ఆంజనేయులు

తిమ్మాపూర్: రాష్ట్ర ఎస్సీ కమిషన్ చైర్మన్‌గా ఇటీవల బాధ్యతలు స్వీకరించిన బక్కి వెంకటయ్యను జిల్లా ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ సభ్యుడు ఆంజనేయులు గురువారం మర్యాదపూర్వకంగా ఆయన కార్యాలయంలో కలిశారు. ఈ సందర్భంగా పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ఎస్సీ, ఎస్టీ కేసులను పరిష్కరించి బాధితులకు న్యాయం చేయాలని కమిషన్ చైర్మన్‌ను ఆంజనేయులు కోరారు.

'స్వామినాథన్ సేవలు మరువలేనివి'

హుజూరాబాద్‌రూరల్ : వ్యవసాయ రంగానికి ఎంఎస్ స్వామినాథన్ చేసిన సేవలు మరువలేనివని, వ్యవసాయ రంగానికి తీరని లోటని సిర్సపల్లి ఆదర్శ రైతు వంగల వెంకట్‌రెడ్డి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. దేశానికి ఆయన మృతితీరని లోటని పేర్కొన్నారు.

దాతల సాయం కోసం ఎదురుచూపు



నవదీప్

చొప్పదండి: మండలంలోని కొలిమికుంటకు చెందిన కొమ్ము నవదీప్ తల్లిదండ్రుల మృతితో అనాథగా మారాడు. గత శనివారం బాలుడి తల్లి కొమ్ము అనసూర్య అనారోగ్యంతో మృతిచెందింది. తండ్రి రాజయ్య సైతం అనారోగ్యంతో మృతిచెందాడు. వారం వ్యవధిలో తల్లిదండ్రలిద్దరూ మృతిచెందడంతో బాలుడు దిక్కతోచని స్థితిలో ఉన్నాడు. రుక్మాపూర్ శివారులోని మోడల్ స్కూల్‌లో చిన్నారి ఏడో తరగతి చదువుతున్నాడు. సర్పంచ్ తాళ్లపల్లి సుజాత ఆధ్వర్యంలో అంత్యక్రియలు నిర్వహించారు. దాతలు స్పందించి బాలుడిని ఆదుకోవాలని ఆమె కోరారు.

నివాళి

శంకరపట్నం: మండలకేంద్రంలో భగత్‌సింగ్ జయంతిని గురువా రం ఘనంగా నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాలవేసి ని వాళి అర్పించారు. ఇక్కడ డీవైఎఫ్ఐ నాయకులు కిరణ్, లక్ష్మణ్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించాలని నిరసన



నిరసన తెలుపుతున్న మధ్యాహ్న భోజన కార్మికులు

శంకరపట్నం: తమ న్యాయమైన డిమాండ్లను తక్షణమే పరిష్కరించాలని కోరుతూ మండలకేంద్రంలో గురువారం మధ్యాహ్న భోజన కార్మికులు చెవిలో పువ్వులు పెట్టుకొని నిరసన తెలిపారు. ప్రభుత్వం తమ సమస్యలు పరిష్కరించే వరకు ఆందోళన చేపడుతామన్నారు. ఇక్కడ సీపీఐ మండల కార్యదర్శి సమ్మయ్య, సాయిలు, భోజన నిర్వాహకులు, తదితరులున్నారు.

సర్వాయి పాపన్న గుట్టలను రక్షించుకోవాలి



సమావేశమైన నాయకులు

హుజూరాబాద్ : సర్వాయి పాపన్న గుట్టల పరిరక్షణ కోసం ఉద్యమిద్దామని సర్దార్ సర్వాయి పాపన్న కల్లు గీత కార్మిక సంఘం నాయకులు పేర్కొన్నారు. గురువారం పట్టణంలో సర్వాయి పాపన్న గీత కార్మిక సంఘం నాయకుల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సర్వాయి పాపన్న గుట్టల పరిరక్షణ కోసం ఈనెల 30న పట్టణంలో భారీ ర్యాలీ నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ ర్యాలీలో ఉమ్మడి జిల్లాలోని అన్ని ప్రాంతాల నుంచి నాయకులు భారీగా తరలిరావాలని కోరారు. కార్యక్రమంలో సర్దార్ సర్వాయి పాపన్న కల్లుగీత కార్మిక సంఘం నాయకులు సింగం సత్యన్న గౌడ్, ఘనగాని సత్యనారాయణగౌడ్, మార్క అనిల్‌గౌడ్, గోపగోని సారయ్యగౌడ్, కోడూరి పర్శరాములు గౌడ్, మేడగోని బుచ్చయ్య గౌడ్, ముత్యం శంకర్ గౌడ్, పచ్చిమట్ల శ్రీకాంత్ గౌడ్, సాయిలుగౌడ్, బొమ్మగాని శ్రీనివాస్ గౌడ్, తాళ్లపల్లి రమేశ్ గౌడ్, పెరమండ్ల సదయ్య గౌడ్, శ్రీనివాస్ గౌడ్, కుమార్ గౌడ్, పంజాల రామ్ శంకర్, తదితరులు పాల్గొన్నారు.

గోదాముల నిల్వ సామర్థ్యం పెరిగింది



అభివృద్ధి పనులను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే రవిశంకర్

- చొప్పదండి ఎమ్మెల్యే సుంకె రవిశంకర్
- రూ.94లక్షలతో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన

చొప్పదండి: రాష్ట్రంలో గోదాముల నిలువ సామర్థ్యం పెంచిన ఘనత సీఎం కేసీఆర్‌కే దక్కుతుందని చొప్పదండి ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ అన్నారు. మండలంలోని రుక్మాపూర్ శివారులో రూ. 94 లక్షలతో చేపట్టే అభివృద్ధి పనులకు గురువారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రవిశంకర్ మాట్లాడుతూ.. నాబార్డు గోదాం వద్దకు సీసీరోడ్డు నిర్మాణం చేపడుతున్నట్లు తెలిపారు. ధాన్యం ఉత్పత్తిని దృష్టిలో పెంచుకొని గోదాముల నిర్మాణం పెంచుతున్నట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ చిలుక రవీందర్, ఏఎంసీ చైర్మన్ గడ్డం చుక్కరెడ్డి, వైస్ చైర్మన్ చీకట్ల రాజశేఖర్, ఆరెల్లి చంద్రశేఖర్, మాచర్ల వినయ్‌కుమార్, చిలుక లింగయ్య, తదితరులు పాల్గొన్నారు.

'కమీషన్లతోనే విఘ్నేశ్వరునికి విరాళాలు'



మాట్లాడుతున్న భగవాన్ రెడ్డి

జమ్మికుంట: మానేరు పరీవాహక ప్రాంతంలో ఇసుక అక్రమ రవాణా చేస్తున్న వారి నుంచి బీఆర్ఎస్ ఎమ్మెల్సీ పాడి కౌశిక్‌రెడ్డి, బీజేపీ ఎమ్మెల్యే ఈటల రాజేందర్ కమిషన్లు దండుకొని, విఘ్నేశ్వరుడికి విరాళాలు (చందాలు) అందజేశారని టీపీసీసీ సభ్యుడు కర్ర భగవాన్‌రెడ్డి, పార్టీ మండల అధ్యక్షుడు ఎర్రబెల్లి రాజేశ్వర్‌రావు, పట్టణ అధ్యక్షుడు కసుబోజుల వెంకన్న ఆరోపించారు. గురువారం మున్సిపల్ పరిధి కొత్తపల్లిలో పట్టణ అధ్యక్షుడు వెంకన్న నివాసంలో ఎన్ఎస్‌యూఐ నియోజకవర్గ అధ్యక్షుడు హన్మంతు ఆధ్వర్యంలో జమ్మికుంట టౌన్ అధ్యక్షుడు వంశీ, మండల అధ్యక్షుడు సుధీర్, వీణవంక మండల అధ్యక్షుడు అజయ్, ఇల్లందకుంట అధ్యక్షుడు అవినాష్‌ల నియామకంపై హర్షం వ్యక్తం చేస్తూ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీకి ఎన్ఎస్‌యూఐ, కిసాన్ , మహిళా, యూత్ సంఘాలు అనుబంధ సంఘాలు పార్టీ బలోపేతానికి కృషి చేయాలన్నారు. పేద విద్యార్థులకు ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్‌లు, తదితర సమస్యలపై సమస్యలపై ఎన్ఎస్‌యూఐ పోరాటం చేస్తుందన్నారు. రానున్న రోజుల్లో పార్టీ బలోపేతానికి యాత్రలు చేపడుతామని, కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం ప్రతి ఒక్కరూ పనిచేయాలని పిలుపునిచ్చారు. హుజూరాబాద్ మైనార్టీ సెల్ అధ్యక్షుడు సలీంపాషా, ప్రకాశ్, శంకర్, నాగేంద్ర, ఎన్ఎస్‌యూఐ నాయకులు పాల్గొన్నారు.

పోస్టర్ ఆవిష్కరణ



పోస్టర్ ఆవిష్కరిస్తున్న ఫొటోగ్రాఫర్లు

హుజూరాబాద్ : పట్టణంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో మండల ఫొటో గ్రాఫర్ల అసోసియేషన్ ఆధ్వర్యంలో పోస్టర్ ఆవిష్కరించారు. అక్టోబర్ 6,7,8వ తేదీల్లో హైదరాబాద్‌లో జరిగే ఫొటో ఎక్స్‌పో జరగనున్నట్లు తెలిపారు. వర్క్ షాప్‌లో ఫొటో గ్రాఫర్లకు మెళకువలు నేర్పిస్తారన్నారు. కార్యక్రమంలో మండలాధ్యక్షుడు మాచర్ల రాజుగౌడ్, ప్రధాన కార్యదర్శి ఎండీ యాకుబ్ అలీ, కోశాధికారి ప్రసాద్, మహేశ్, ప్రవీణ్, రమేశ్, రాజేందర్, చిరంజీవి, మురళి పాల్గొన్నారు.

జమ్మికుంట: పట్టణంలో ఫొటోగ్రాఫర్ల సంఘం మండల అధ్యక్షుడు చిన్నింటి నాగేందర్ ఆధ్వర్యంలో ఎక్స్‌పో పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. అక్టోబర్ 6,7,8 తేదీల్లో హైదరాబాద్‌లోని ఎల్‌బీనగర్‌లో కేబీఆర్ కన్వెన్షన్ హాల్‌లో మూడురోజుల పాటు జాతీయ స్థాయిలో ఫొటోగ్రఫీ వర్క్‌షాపు నిర్వహించనున్నారని, ఆసక్తిగల వారు పాల్గొనాలన్నారు. రాష్ట్ర నాయకుడు మహిమాల కేదార్‌రెడ్డి, జిల్లా అధ్యక్షుడు సిరి రవి, ముఖ్య సలహాదారుడు మయూరి శ్రీధర్, ప్రధాన కార్యదర్శి తిరుపతి, కోశాధికారి పవన్ శ్రీను వర్కింగ్ ప్రెసిడెంట్ సందీప్, గణేశ్, రవి, కుమార్, తదితరులు పాల్గొన్నారు.

ఆలయాల అభివృద్ధికి టీటీడీ నిధులు



వెదిరలోని శ్రీ వేంకటేశ్వరస్వామి దేవాలయం

- నియోజకవర్గంలో 53 దేవాలయాల అభివృద్ధికి రూ.5.30 కోట్లు విడుదల
- హర్షం వ్యక్తంచేస్తున్న ఆయా గ్రామాల ప్రజలు

రామడుగు: నియోజకవర్గంలోని ఆరు మండలాల్లోని పలు ఆలయాల అభివృద్ధికి రూ.5.30 కోట్లు టీటీడీ నిధులు మంజూరయ్యాయి. చొప్పదండి ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ ప్రత్యేక చొరవతో నిధులు మంజూరయ్యాయి. దీంతో 53 దేవాలయాల్లో పలు అభివృద్ధి పనులకు శ్రీకారం చుడుతున్నారు.

పనులపై నివేదిక

నియోజకవర్గంలోని రామడుగు, గంగాధర, చొప్పదండి, మల్యాల, బోయినపల్లి, కొడిమ్యాల మండలాల్లో పలు దేవాలయాల్లో పలు అభివృద్ధి పులు చేసేందుకు ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ టీటీడీ దేవస్థానం వారికి నిధుల మంజూరుకు టీటీడీకి ప్రతిపాదనలు పంపారు. 53 గ్రామాల్లోని దేవాలయాలలో పలు అభివృద్ధికి పనులకు గాను రూ. 5.30 కోట్ల నిధులు మంజూరు చేస్తూ దేవస్థాన అధికారులు ఉత్తర్వులు జారీచేశారు. టీటీడీ దేవస్థానం దేవాలయాల్లో అభివృద్ధి పనులు చేపట్టడానికి నిధులు మంజూరుచేయగా టీటీడీ నుంచి ప్రత్యేకాధికారి డాక్టర్ రామానాథం చేపట్టనున్న పనులపైన నివేదికలు తయారు చేసి అందజేసేందుకు ప్రతి దేవాలయాన్ని పరిశీలించి రిపోర్టు అందజేస్తున్నారు.

ప్రతీ ఆలయానికి రూ.10 లక్షలు

ప్రతి దేవాలయంలో రూ. పది లక్షలతో అభివృద్ధి పనులు చేసేందుకు ఆలయాభివృద్ధి కమిటీలు సిద్ధమవుతున్నాయి. భజన మండలి భవనాలు, ఆర్చీలు, ధ్వజస్తంభాల ఏర్పాటుతోపాటు ఇతర అభివృద్ధి పనులు చేసేందుకు అధికారులు నివేదికలు తయారు చేస్తున్నారు. నిధులు మంజూరుచేయడంతో త్వరలో ఈ ఆలయాల రూపురేఖలు మారనున్నాయని భక్తులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

ఆనందంగా ఉంది



గ్రామంలోని శ్రీ వేంకటేశ్వరస్వామి ఆలయంలో అభివృద్ధి పనులు చేసేందుకు టీటీడీ దేవస్థానం రూ.10లక్షలు మంజూరు చేయడం ఆనందంగా ఉంది. భజన మండలి భవనం, దేవాలయం ముందు కమాన్‌పైన తోరణాలు, మంటపం అభివృద్ధి పనులకు అధికారులు పరిశీలించారు. పనులు పూర్తయితే ఆలయం సుందరంగా మారుతుంది.

– గాజుల ఆనందం, వెదిర

రక్తకణాలు దానం

కరీంనగర్‌రూరల్: ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో డెంగీతో బాధపడుతున్న మహిళకు అత్యవసరంగా రక్తకణాలు అవసరం కాగా కుటుంబ సభ్యులు, చిరంజీవి యువత ప్రతినిధులు వెంకటేశ్, కుమార్‌ను సంప్రదించారు. బొమ్మకల్‌కు చెందిన వందన సకాలంలో రక్తకణాలు దానం చేసి ప్రాణాలను కాపాడారు.